www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
బుధవారం | 03 | సెప్టెంబర్ | 2025
పేజీలు : 8

# బేతుపల్లి సొసైటీకి భారీ నష్టం



-వల తెగటంతో రూ.8 లక్షల చేప పిల్లలు గల్లంతు
-ప్రభుత్వం ఆదుకోవాలంటున్న సొసైటీ బాధ్యులు

సెంటర్ స్ప్రెడ్

# నేడు జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం
- ఏర్పాట్లు పూర్తి

ప్రజాపక్షం/చంద్రుగొండ : ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి నేడు జిల్లాకు రానున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండల పరిధిలో గల బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్ల గృహా ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. మధ్యాహ్నం 2.20 గం.లకు చంద్రుగొండలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలీకాప్టర్‌లో ల్యాండ్ అవుతారు. అక్కడ్నుంచి ప్రత్యేక వాహనంలో బందోబస్తు నడుమ మండల పరిధిలోని బెండాలపాడు గ్రామం చేరుకుంటారు. 2.35 నిమిషాలకు బెండాలపాడు గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇళ్ల వద్ద అధికారికంగా గృహప్రవేశం కార్యక్రమాన్ని చేపడాతారు. అనంతరం 2.50 నిమిషాలకు బెండాలపాడు గ్రామంలోనే పైలాన్ ప్రారంభోత్సవం చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులతో ముచ్చటిస్తారు.

మిగతా 2లో..

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో

# కలెక్టరేట్ ముట్టడి

- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ నినదించిన విద్యార్థి లోకం
- అడ్డుకున్న పోలీసులు, తోపులాట
- సమస్యలు పరిష్కరించకుంటే దశలవారీ ఉద్యమం
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ




ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : పెండింగ్‌లో ఉన్న రూ.8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని, నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. ఒకానొక దశలో విద్యార్థులు కలెక్టరేట్ గేట్లను తోసుకుని లోపలికి ప్రవేశింటేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరు పక్షాల నడుమ తోపులాట చోటు చేసుకోగా విద్యార్థులు గేట్లు ఎక్కి నినాదాలు చేస్తూ ఏఐఎస్ఎఫ్ జెండాలను ప్రదర్శించారు. ముందుగా ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్న వందలాది మంది విద్యార్థులు కలెక్టరేట్ గేట్ గేటుముందు బైఠాయించి నిరసన వ్యక్తం

మిగతా 2లో..

# యూరియా కోసం బారులు






-వచ్చింది గోరంత... కావాల్సింది కొండంత
-పనులు వదిలి యూరియా కోసం పడిగాపులు

ప్రజాపక్షం/ ఖమ్మం : యూరియా కొరత రైతులను వేదిస్తున్నది. వ్యవసాయ పనులు వదిలి రోజుల తరబడి యూరియా కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు యూరియాను సరఫరా చేశారు. పెద్ద సంఘాలకు 330 యూరియా బస్తాలు, చిన్న సంఘాలకు 100 నుంచి 200 వరకు సరఫరా చేశారు. మంగళవారం నాడు యూరియాను పంపిణీ చేస్తారని తెలిసి తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి సహకార సంఘాల వద్ద రైతులు క్యూలో నిలబడ్డారు. కొన్ని సంఘాలకు 100 బస్తాలు రాగా 400 మంది రైతులు యూరియా కోసం క్యూలో ఉండటం శోచనీయం. తల్లాడ సొసైటీకి 300 బస్తాలు రాగా సుమారు 700 మంది రైతులు క్యూలో నిల్చున్నారు. బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి సహకార సంఘానికి 100 బస్తాల యూరియా రాగా పెద్ద సంఖ్యలో రైతులు సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. వి. వెంకటాయపాలెం, మంచుకొండ సొసైటీల్లో వందలాది మంది రైతులు యూరియా కోసం బారులు తీరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యూరియా కోసం రైతులు అల్లాడిపోతున్నారు. వ్యవసాయ పనులు మానుకుని రోజుల తరబడి సొసైటీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. వ్యవసాయ అధికారులు పంపిణీ చేయలేక పోలీసులను యూరియా పంపిణీకి వినియోగించాల్సి వస్తుంది. వరితో పాటు మెట్ట పంటలకు కూడా యూరియాను వినియోగిస్తుండడంతో భారీగా యూరియా కొరత ఏర్పడింది. యూరియాను సకాలంలో అందించాలని డిమాండ్ చేస్తూ పలు చోట్ల రైతులు ఆందోళనలు నిర్వహించారు.

## మిలిటెంట్ పోరాటాలతోనే

# ప్రజా సమస్యలు పరిష్కారం




- త్యాగాల పునాదులపై సిపిఐ గ్రామగ్రామానా బలంగా ఉంది
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్ పాషా

ప్రజాపక్షం/మణుగూరు : మిలిటెంట్ పోరాటాల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని, ఎందరో త్యాగాల పునాదుల మీద సిపిఐ గ్రామగ్రామాన బలోపేతం అయిందని, రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ తన సత్తా ఏంటో చాటుతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. మంగళవారం మణుగూరు పట్టణంలోని కిన్నెర కళ్యాణ మండపంలో పినపాక నియోజకవర్గ జనరల్‌బాడీ సమావేశం నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. అమర వీరులకు నివాళ్లర్పించిన అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం ఎన్నో త్యాగాలకు పోరాటాలకు ఉద్యమాలకు కేంద్ర బిందువు అయిందన్నారు. ఆ నాడు భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సాగించారని, పేద ప్రజలకు ఆ భూములు పంచిపెట్టిన చరిత్ర ఈ ప్రాంత నాయకులదన్నారు. పినపాక నియోజవర్గం కమ్యూనిస్టు పార్టీ కంచుకోటని, ఆ నాడు ఈ ప్రాంతంలోపేద ప్రజలు, కార్మికుల పక్షాన, రైతు కూలీల కోసం నాయకులు ఎన్నో ఉద్యమాలు నిర్మించి త్యాగాలు చేశారన్నారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు ఎంఎల్‌ఎ, ఎంపిలతో పాటు జెట్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు,

మిగతా 2లో..

# నేడు జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



(మొదటిపేజీ తరువాయి)

అదే విధంగా 3.05 నిమిషాలకు మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

**పథకం ఈ జిల్లాలోనే, గృహప్రవేశాలు కూడా ఇక్కడే ...**

ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగత ఏడాది మార్చి 11వ తేదిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని భద్రాచలంలో శ్రీరాముని సాక్షిగా ప్రారంభించారు. ఇప్పుడు ఇదే జిల్లాలోని చంద్రుగొండ మండల పరిధిలోని బెండాలపాడు గ్రామంలో ఇందిరమ్మ లబ్దిదారుల ఇళ్ల గృహప్రవేశం నిర్వహించనున్నారు. రాజకీయ చైతన్యం గల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఉన్న ఆయన గృహప్రవేశాలకు గిరిజనులు నివసించే బెండలపాడును ఎంపిక చేసుకున్నారు. బెండాలపాడు గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద మొత్తం 310 గృహాలు గిరిజనులకు మంజూరీ కాగా అందులో 50 గృహాలు పూర్తయ్యాయి. మిగతావి వివిధ దశాల్లో ఉన్నాయి . పూర్తయి నివాసాలకు నేడు గృహప్రవేశం చేయనున్నారు. ఇందులోభాగంగా అధికారులు గ్రామంలో పైలాన్ నిర్మించారు. ఆ పైలన్‌ను కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. దామరచర్ల గ్రామంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌కు ఎదురుగా జరిగే బహిరంగ సభకు వేదిక సిద్ధమైంది. సుమారు 1200 మందితో ఎస్‌పి రోహిత్ రాజ్ నేతృత్వంలో పోలీస్ బందో బస్తు నిర్వహిస్తున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్వయంగా అక్కడికి చేరుకుని ఏర్పాట్లు పరిశీలించారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటున్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి





(మొదటిపేజీ తరువాయి)

చేస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల రామకృష్ణ మాట్లాడుతూ విద్యా సం. ప్రారంభమైన నాలుగు మాసాలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యారంగాన్ని విస్మరిస్తూ చవతి తల్లి ప్రేమను చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వివిధ కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కళాశాలలు బకాయిల పేరుతో సర్టిఫికెట్లు ఇవ్వక పోవడంతో చదువులు ముందుకు సాగడం లేదన్నారు. రాష్ట్రాన్ని ఉద్దరిస్తామంటూ అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి అవసరమైన భావి భారత పౌరుల చదువుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. రాజకీయ లబ్ధికోసం వదలాది కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించే పాలకులు ప్రభుత్వ విద్యను ప్రక్కకు పెట్టడం ఎంతవరకు సరైందో చెప్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలు, వసిత గృహాల్లో సరైన మౌళిక సదుపాయాలు లేవని, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సరైన సంఖ్యలో లేకపోవడంతో ప్రభుత్వ చదువులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్లలోని మెస్‌బిల్లు బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ముందుకు రాకుంటే దశలవారీ పోరాటాలు చేసేందుకు వెనుకాడేదే లేదన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్, జిల్లా అధ్యక్షులు ఎస్‌కే సాదిక్, జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, ఇనపెల్లి పవన్ సాయి, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ వంశీ, సంజయ్, జిల్లా సమితి సభ్యులు రాజ్‌కమల్, మహేష్, నవీన్, వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

**- ఎస్‌పి రోహిత్ రాజ్**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. మంగళవారం అధికారులు, సిబ్బందితో చంద్రుగొండలోని లక్ష్యా గార్డెన్స్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు తమకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. సుమారు 12 మందితో బందోబస్తు ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా, విఘాతం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 10 గం. నుండి కొత్తగూడెం వైపు నుండి వివిం బజర్ వైపు వచ్చే వాహనాలు, వివిం బంజర్ నుండి కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు కల్లూరి, తల్లాడ, సుజాతనగర్ మీదుగా రాకపోకలు సాగించాలన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్‌పి విక్రాంత్‌సింగ్ కుమార్ తో పాటు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరంపై రాజకీయ కుట్ర

**- బిఆర్ఎస్ నేత రావుపల్లి**

**ప్రజాపక్షం/భద్రాచలం :** కాళేశ్వరం అంశాన్ని సిబిఐకి అప్పగించడం బిజేపి, కాంగ్రెస్ రాజకీయ కుట్రలో భాగమే అని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ స్పష్టం చేశారు. కేసిఆర్ గొప్పగా నిర్మించిన ఆ ప్రాజెక్టును ఎండబెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నీళ్లను తరలించడానికి చంద్రబాబు నాయుడు చెప్పినట్లు రేవంత్ రెడ్డి నడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిబిఐ విచారణ పేరుతో కేసిఆర్,హరీష్ రావులను ముట్టుకుంటే తెలంగాణ ప్రజలు సహించబోరని, ఇందుకు కాంగ్రెస్,బిజేపిలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తూ తెలంగాణకు వచ్చిన పేరు ప్రతిష్టలను దిగజార్చుతున్నారని మండిపడ్డారు.

## రక్తదాన శిబిరం విజయవంతం



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండల కేంద్రంలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని స్థానిక తహసీల్దార్ భూక్యా గన్యా నాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని అందరు రక్తం దానం చేయడం వలన వాటిని నివారించవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ మధు ప్రసాద్, జనసేన పార్టీ జిల్లా నాయకులు ఇనుకుర్తి రాము, మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్, గరికె రాంబాబు, మండల నాయకులు చెన్నారావు, వినీత్, ఎస్‌కే రఫీ, షేక్ సుభాని, శేఖర్ రాము, సురేష్, వీరభద్రం, వెంకటేశ్వర్లు, పవన్, రమేష్, నాగబాబు, సూరిబాబు, భాషా, సాయి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మిలిటెంట్ పోరాటాలతోనే
# ప్రజా సమస్యలు పరిష్కారం



(మొదటిపేజీ తరువాయి)

సొసైటీ, సింగరేణి ఎన్నికలతో పాటు ప్రతీ ఎన్నికలో సిపిఐ విజయ ఢంకామోగించి తిరుగులేని పార్టీగా కమ్యూనిస్టు పార్టీ నిలిచిందన్నారు. సింగరేణి, బిటిపిఎస్, రైల్వే నిర్వాసితుల కోసం ప్రజల పక్షాన పోరాటాలు చేసిందని, బిటిపిఎస్ నిర్వాసితులు 359 మందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత సిపిఐదే అన్నారు. పోరాటాల పురిటి గడ్డగా పినపాక నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల్లో అన్ని మండలాల్లో పోటీ నిలిచి తమ సత్తా ఏంటో చాటాలని, పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సాధించి ఆయోధ్యకు అంకితం ఇవ్వాలన్నారు. నియోజకవర్గాభివృద్ధిలో సిపిఐ పాత్ర మరువలేనిదని, పేద ప్రజల కోసం, నమ్ముకున్న సిద్ధాంతం కోసం అయోధ్య తుదిశ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగారని, ఆయన త్యాగం వృధా కాదని, అయోధ్య ఆశయాల సాధన కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా లక్ష్మీ కుమారి, రేసు ఎల్లయ్య, కమటం వెంకన్న, ముల్వా వెంకటేశ్వర రావు, మండల కార్యదర్శి, పట్టణ కార్యదర్శులు దుర్గ్యాల సుధాకర్, జక్కుల రాజబాబు, అనంతనేని సురేష్, పద్మనాభరాజు, వంగర సతీష్, వాగబోయిన రమేష్, కొమరం హన్మంతరావు, పేరాల శ్రీను, జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

**ప్రజాపక్షం/కారేపల్లి:** అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను వ్యవసాయాధికారులు సర్వే చేయనున్నారు. మంగళవారం నుండి పంట నష్టంపై వ్యవసాయ విస్తరణాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నట్లు వ్యవసాయాధికారి భట్టు అశోక్‌కుమార్ తెలిపారు. వర్షాలతో కొట్టుకు పోయిన, మేట వేసిన, కుళిపోయిన పంటల వివరాలను ఏఈవోలు పరిశీలించి రైతులు పేర్లు, ఎంత నష్టం జరిగింది అనే దానిని నమోదు చేస్తారన్నారు. పంటలు నష్టపోయిన రైతులు తమ పరిధి ఏఈవో దృష్టికి నష్టం వివరాలను తీసుకువెళ్లాలని కోరారు. సింగరేణి క్లస్టర్ పరిధిలో సింగరేణి, పేరుపల్లి రైతులు ఏఈవో మున్ని 9218037129, గేటుకారేపల్లి క్లస్టర్ పరిధిలో గేటు కారేపల్లి, మాధారం, కమలాపురం రెవిన్యూ గ్రామాలకు చెందిన వారు ఏఈవో చంద్రకళ 9281037126, మాణిక్యారం క్లస్టర్ పరిధిలోని మాణిక్యారం, రేలకాయలపల్లి బాజుమల్లాయిగూడెం రెవిన్యూ గ్రామాల రైతులు ఏఈవో నరేష్ 9281037128, కోమట్లగూడెం క్లస్టర్ పరిధిలోని కోమట్లగూడెం, విశ్వనాథపల్లి రైతులు ఏఈవో మహేష్ 9281037127, ఉసిరికాయలపల్లి క్లస్టర్‌లోని ఉసిరికాయలపల్లి రెవిన్యూ గ్రామ రైతులు ఏఈవో ప్రమీళ 9281037130లను సంప్రదించి పంట నష్టం నమోదు చేయించుకోవాలని తెలిపారు.

## రాజన్న సేవలు మరవలేనివి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సేవలు మరవలేనివి అని పలువురు నాయకులు పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మోటాపురం లో జరిగిన వర్ధంతి వేడుకలలో కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, రావెళ్ల కృష్ణారావు, బెల్లం శ్రీనివాసరావు, లక్ష్మణ్, కృష్ణమూర్తి, ప్రభాకర్, హనుమంతరావు, నెహ్రూ, మంగత, వీరు, చావా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. మండలం లోని కోరట్లగూడెంలో బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మార్తి కోటి, శంభయ్య, భూచక్రవర్తి, రియాజ్, వంశీ, కణతాల లీలావతి, నాగు లీమ్రా, లాల్పాషా, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## మొగుడే..యముడై...

**-భార్యను హత్య చేసిన నిందితుడి అరెస్ట్**

**-వివరాలను వెల్లడించిన సిఐ సతీష్**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** కట్టుకున్న మొగుడే... యముడై భార్యను హత్యచేసిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంచనలంగా మారింది. ఈవిషయంపై పాల్వంచ సిఐ కే సతీష్ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో భార్యను హత్య చేసిన నిందితుడిని అరెస్ట్ చేసి వివరాలను వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమరాత్రి అర్ధరాత్రి 12గంటల బూర్గంపాడు గ్రామంలోని షేక్ షంషేర్ పాషా అనే వ్యక్తి గత కొంత కాలం నుండి అప్పులు చేసి గత నెల రోజుల నుండి ఏ పని చేయకుండా ఇంటి దగ్గరే ఉంటూ వృధా ఖర్చు చేస్తుండని, ఇలా ఎందుకు చేస్తున్నావ్ అని తన భార్య షేక్ మహిముదా(32) అడిగినందుకు కోపంతో ఆమె గొంతు నులిమి హత్యచేయడం జరిగిందన్నారు. ఈ సంఘటనపై మృతురాలి తల్లి షేక్ సలీమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని, మంగళవారం నిందితుడు షేక్ షంఫీర్ పాషాను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బూర్గంపాడు ఎస్ఐ మేడ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసా, మహాలక్ష్మి పథకాలను తక్షణమే అమలు చేయాలి

**-ఈనెల ఎనిమిదిన కలెక్టరేట్ ఎదుట ధర్నా**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**



**ప్రజాపక్షం/ఖమ్మం:** వ్యవసాయ కూలీ మహిళలందరికీ ఆత్మీయ భరోసా, మహాలక్ష్మి పథకాలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఐ గిరిప్రసాద్ భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా దండి సురేష్ పాల్గొని మాట్లాడారు. గ్రామీణ పేద కూలీల కుటుంబాల భరోసా కోసం యూపిఏ ప్రభుత్వంలో కమ్యూనిస్టు పార్టీ పోరాడి సాధించిన ఉపాధి హామీ పథకాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పేద ప్రజల హక్కులను, ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఐక్యం చేసి పోరాటాల ద్వారా రాజ్యాంగబద్దంగా ప్రజలకు దక్కాల్సిన హక్కులను సాధిస్తామన్నారు. మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ది చెబుతామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. అర్హులైన నిరుపేద వ్యవసాయ కూలీ మహిళలందరికీ మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ. 2500, ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి రూ. 12వేలు తక్షణమే అమలు చేయాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను రెండు వేల నుంచి నాలుగువేలకు పెంచాలని, దివ్యాంగుల పింఛన్‌ను ఆరువేలకు పెంచాలని, కొత్త పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ విడతల వారీగా కాకుండా ఒకేసారి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. పోడు సాగుదారులందరికీ పట్టాలు మంజూరు చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం వ్యవసాయ కూలీల పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని దండి సురేష్ తెలిపారు. బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దినేని కర్ణకుమార్ మాట్లాడుతూ ఈనెల ఎనిమిదిన కలెక్టరేట్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జిల్లాలోని వ్యవసాయ కూలీలు, మహిళా కూలీలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు, ఉపాధ్యక్షులు బత్తిని సీతారాములు, సింగారపు సత్యనారాయణ, పిట్టల రాంబాబు, బోడా చీనా, మేళ్లచెరువు వీరబాబు, మదారి ఈశ్వరమ్మ, లచ్చిరాం, బట్టు బాబురావు పాల్గొన్నారు.

# గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/వైరా:** కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుమ , ఆదిలాబాద్ మాజీ ఎంపి సోయం బాబురావు తదితరులు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడానికి తెలంగాణ గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని, ఇది రాజ్యాంగ ఉల్లంఘన అని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్(ఎఎఆర్ఎం) జాతీయ కమిటీ సభ్యులు భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మంగళవారం వైరాలో జరిగిన గిరిజన సంఘం జిల్లా సమావేశం సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెగల మధ్య వైరుధ్యంపై కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ పార్టీ ప్రభుత్వాల వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంతంలో ఆనాడు నిజాం సర్కార్ పాలనలో నలిగిపోయిన లంబాడీలు గిరిజన జాబితాలు చేర్చాలని, 20 సంవత్సరాలపాటు సుదీర్ఘ పోరాటంతో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆనాడు రాజ్యాంగబద్ధంగా 1976లో పార్లమెంటు ఆమోదంతో రాష్ట్రపతి గెజిట్‌తో గిరిజన తెగలో లంబాడీలు, బంజారాలు, సుగాలీలు గిరిజనులుగా గుర్తించారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధంగా గుర్తించబడ్డ లంబాడీలను కావాలని కొన్ని రాజకీయ పార్టీలు కొన్ని



శక్తులు తెగల మధ్య వైరుధ్యం సృష్టించి రాజకీయాల లబ్ది పొందాలని , గత అనేక సంవత్సరాలు నుండి కుట్రలు కొనసగిస్తున్నారు. రాష్ట్రంలోని అధికార పార్టీ ఎమ్మెల్యే, మాజీ ఎంపి, ఇంకొందరు లంబాడీలను తొలగించాలని పిటిషన్ వేయడం సరైన పద్ధతి కాదని, ఇప్పటికైనా వారు వేసిన పిటిషన్ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రుగొండ మండలం బెండలపాడులో జరిగే సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గిరిజన తెగల వైరుధ్యంపై ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేయాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాస్‌నాయక్, తేజావత్ సీతారాములు నాయక్, తేజావత్ కృష్ణకాంత్ , బానోతు హరిచంద్, భూక్యా లాలునాయక్, భూక్యా విజయ తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం




**ప్రజాపక్షం/ ఖమ్మంరూరల్:** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో డిగ్రీ విద్యార్థినిలకు కంప్యూటర్ సైన్స్ బోధన కోసం పార్ట్‌టైం ప్రాతిపదికన లెక్చరర్‌గా పనిచేయుటకు ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం సునీత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55శాతం మార్కులు పొంది ఉండాలని, పిహెచ్‌డి, నెట్ సెట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తు దారులు సర్టిఫికెట్ కాపీలను జత చేసి ఈ నెల (సెప్టెంబర్) 6వ తేది సాయంత్రం 4గంటలలోగా కోదాడ క్రాస్‌రోడ్ సమీపంలో గల ఎస్‌బిసిఇలోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం 7995010677, 8096408154 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# కెసిఆర్‌పై కుట్రలు సాగానివ్వం

**- మధిరలో ధర్నా, నిరసన ర్యాలీ**



**ప్రజాపక్షం/ మధిర :** అపర భగీరధుడు, తెలంగాణ అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌పై కక్ష్యపూరిత రాజకీయాలు చేస్తే పతనం తప్పదని మాజీ జెడ్పి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు అన్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు మధిర పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన కమల్‌రాజు మాట్లాడుతూ బీడు భూములను తడిపిన తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరాన్ని విఫలయత్నంగా చూపించి గోదావరి జలాలను ఆంధ్రకు తరలించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బిజెపి, కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సిబిఐకి కాళేశ్వరం అప్పచెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసి వేసే కుట్రల జరుగుతుందని అన్నారు. భట్టివిక్రమార్క అంటే అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అని, జాలిముడి ప్రాజెక్టు రూ.126కోట్లతో కట్టి ఐదు ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వటం లేదని తీవ్ర విమర్శలు చేశారు. కేసిఆర్‌పై కుట్రలు చేస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని, త్వరలోనే తగిన గుణపాఠం చెప్పుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, చావా వేణు, వంకాయలపాటి నాగేశ్వరరావు, కూన నరేందర్‌రెడ్డి, యన్నంశెట్టి అప్పారావు, ఆళ్ల నాగబాబు, కటిక సత్యనారాయణరెడ్డి, డోకుపర్తి సత్యంబాబు, మంకెన రమేష్, బోనకల్ మండల నాయకులు పారా ప్రసాద్, వేమూరి ప్రసాద్, జెర్రిపోతుల రవీంద్ర, కొండ, ఎర్రుపాలెం మండల నాయకులు శబులం కవిత, అన్నం శ్రీనివాస్‌రెడ్డి, సేగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, సంక్రాంతి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత శ్లోకాల పోటీల్లో రెజొనెన్స్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భగవద్గీత శ్లోకాల పోటీల్లో ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థ పోటీల్లో రెజొనెన్స్ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ బహుమతులను కైవసం చేసుకుని తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్లు కె. శ్రీధర్‌రావు, కృష్ణవేణి లు మాట్లాడుతూ భగవద్గీత శ్లోకాల పోటీల్లో పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తమ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారన్నారు. ఏడవ తరగతికి చెందిన ఒ. ఆర్యన్ షణ్ముఖ్, ఆరవ తరగతికి చెందిన ఎన్. శ్రావణ్ జయంత్ ప్రథమ బహుమతిని సాధించగా ఆరవ తరగతికి చెందిన జి. సాత్విక్ ద్వితీయ బహుమతి, ఐదవ తరగతికి చెందిన వి. వెంకటబద్రి నారాయణ తృతీయ బహుమతి సాధించారని తెలిపారు. తమ పాఠశాలలో ఆట పాటలతో ఆధ్యాత్మికతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలు రూపొందించి దానికి అనుగుణంగా విద్యాబోధన చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్‌లో శ్రీచైతన్య కళాశాల విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్స్ 2025 పోటీల్లో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు కళాశాల చైర్మన్ ఎం. శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్యలు మంగళవారం తెలిపారు. హెచ్‌ఈసి ప్రథమ సంవత్సరం విద్యార్థి కొవ్వడ మస్తాన్ 400 మీటర్ల పందెంలో మొదటి స్థానం , ఎ. మనుశ్రీ హెచ్‌ఈసి 60 మీటర్ల పందెంలో రెండవ స్థానం, లాంగ్ జంప్‌లో మూడవ స్థానం సాధించినట్లు వారు తెలిపారు. తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పాలమూరు యూనివర్సిటీ మైదానంలో పోటీలను నిర్వహించినట్లు వారు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు, ఎగ్జిక్యూటీవ్ డీన్ ఎన్‌విస్ఆర్‌డి వర్మ, ఎజిఎం సిహెచ్ బ్రహ్మం, ఏజిఎంలు జి. గోపాలకృష్ణ, జి. ప్రకాశరావు, జోనల్ ప్రిన్సిపాల్ ఎం. రత్నాకర్, ప్రిన్సిపాళ్లు రవీందర్, జోజి చాకో, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఎన్ఎస్‌రావు మల్టి స్పెషాలిటీ దంత వైద్యశాల నాలుగో వార్షికోత్సవం



**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** ఖమ్మం నగరం, నెహ్రూ నగర్‌లోని "ఎన్ఎస్‌రావు మల్టి స్పెషాలిటీ దంత వైద్యశాల" 4వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, సెప్టెంబర్ 2న నుంచి సెప్టెంబర్ 6వ వరకు ఉచిత ఓపి, అన్ని చికిత్సలపై ప్రత్యేక రాయితీలతో వైద్యసేవలందిస్తుంది. ఎన్ఎస్‌రావు దంత వైద్యశాల వైద్య రంగంలో మంచి నైపుణ్యం కలిగి అధునాతన పద్దతిలో విశిష్ట సేవలందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. అంతేకాకుండా రూట్‌కెనాల్ చికిత్స, ప్రాథమిక పూరకం, ప్రాథమిక దంతాలు, ఇంప్లాట్లు, ఇంప్లాంట్ సపోర్టెడ్ దంతాలు వంటి అన్ని సేవలు 50 శాతం ఖర్చుతో చేయబడుతున్నాయి. దీనితో పాటు 50 శాతం తగ్గింపుతో రక్త పరీక్షల సౌకర్యం కూడా ఇవ్వబడుతుంది. క్లినిక్ వ్యవస్థాపకులు జంగా నిఖిల్, తూము శిల్పలు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన దంత చికిత్సలతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇకపై తరుచుగా నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు, వైద్య సిబ్బంది, క్లినిక్ సిబ్బంది, ఆయా ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రలో బిసి రిజర్వేషన్లు ఓ మహత్తర ఘట్టం



**ప్రజాపక్షం/ మధిర :** తెలంగాణ చరిత్రలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బిసి రిజర్వేషన్లు ఒక మహత్తర ఘట్టమని, బిసిలకు ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బిసి సెల్ మండల అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కిషోర్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పాస్ చేయడం చారిత్రాత్మకమని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క నాయకత్వంలో రాష్ట్రంలో కులగణన చేపట్టి 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హన్మంతరావు, వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్‌రెడ్డి, దుంప వెంకటేశ్వర్‌రెడ్డి, చిలువేరు బుచ్చిరామయ్య, బిట్రా ఉద్దండయ్యా, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహారుద్రాభిషేకం



**ప్రజాపక్షం / మధిర :** మధిర పట్టణంలోని లడక్‌బజార్‌లో బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా మహా రుద్రాభిషేక పూజలు కమిటీ నిర్వాహకుల చేతుల మీదుగా నిర్వహించారు. మంగళగిరి శ్రీను స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివలింగానికి వివిధ రకాల అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహారుద్రాభిషేకం సందర్భంగా కోదాడ భాస్కర్‌స్వామి ఆలపించిన భక్తి పాటలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. స్వామి వారికి శాస్త్రోక్తంగా నిర్వహించిన అభిషేకాలు విశేషంగా జరిగాయి. స్వామి వారికి వివిధ రకాల అభిషేకాలతో పాటు రుద్రాక్షలతో చేసిన అభిషేకం విశేషంగా ఆకట్టుకుంది. అభిషేకించిన రుద్రాక్షలను భక్తులకు ఒక్కొక్కటిగా అందచేశారు. అనంతరం కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేశారు.

## బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** యూరియా సరఫరాపై రైతులనుంచి వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరంను తెరపైకి తీసుకువచ్చి డైవర్షన్‌పాలిటిక్స్ చేస్తుందని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ విమర్శించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఏదులాపురంమున్సిపాలిటీ పరిధిలోని ఖమ్మంవరంగల్‌జాతీయరోడ్డు రింగ్‌వద్ద మండల పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తొలుత అక్కడికి చేరుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు, సోషల్‌మీడియావారియర్స్ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు, మాజీ జెడ్పిటీసీ యండపల్లి వర ప్రసాద్, నాయకులు బానోత్ కృష్ణ, బానోత్ వీరన్న, మట్ట వెంకటేశ్వర్లు, జర్పుల లక్ష్మణ్‌నాయక్, ముత్యం పెద్ద కృష్ణారావు, గుడిబోయిన దర్గయ్య, బానోత్ మోహన్, రెడ్యా నాయక్, అక్కినపల్లి వెంకన్న, సతీష్, యువ నాయకులు గుమ్మరాజు శంకర్రాజు, ఏపూరి తరుణ్, శివాజీ రాథోడ్, అనుబంధ సంఘాల బాధ్యులు, సోషల్‌మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

## కూనను కలిసిన టిఎన్‌టియుసి నాయకులు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** భద్రాచలం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, పియూసి చైర్మన్, ఆముదాలవలస ఎంఎల్ఏ కూన రవికుమార్‌ను ఐటిసి గెస్ట్ హౌస్ నందు టిఎన్‌టియుసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం టిఎన్‌టియుసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐటిసిలో వరుసగా రెండవ సారి గెలుపొందిన టిఎన్‌టియుసి నాయకులను ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు, సీనియర్ నాయకులు హేమంతరావు, పిడుగు కొండలరావు, నాగూర్ వలి, కొండేటి శ్రీనివాసరావు, గొనెల నర్సేశ్వరరావు, రామచంద్రమ్, నెల్లెం చలపతి, పోటు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌కు మహిళల వినతి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** అంగన్‌వాడీ కేంద్రం చుట్టూ నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుందని, మురికి నీళ్లలో దోమలు ఉత్పత్తి చెంది రోగాలు పాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో పెనుబల్లి బీసీ కాలనీ మహిళలు తహశీల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి పెనుబల్లి గ్రామం బీసీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో నీరు నిలిచిపోతుందని అన్నారు. అంగన్వాడి కేంద్రం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడంతో నీరు బయటకు పోయే మార్గం లేక అంగన్వాడీ కేంద్రం భవనం చుట్టూ నీరు నిల్వ ఉంటుంది అన్నారు. వర్షాకాల సమయంలో వాడి కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాలలో తరలించి అంగన్వాడీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గత కొంతకాలంగా ప్రాథమిక పాఠశాలలోనే అంగన్వాడి కేంద్రాన్ని నడుపుతున్నామన్నారు. అంగన్వాడి కేంద్రం చుట్టూత నీరు నిల్వ చేరడంతో దోమలు ఉత్పత్తి చెంది విష జ్వరాలు, వాంతులు, విరోచనాలు బారిన పడుతున్నారని ఆరోపించారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సత్తుపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ పున్నం సత్యనారాయణకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వేపులపాటి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య, కాకర్లపల్లి పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బండి వెల్లారి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ట్రేడ్ లైసెన్స్ కొలతల మాయాజాలం

-ట్యాక్స్ తగ్గించేందుకు ఒప్పందాలు
-ఓ అధికారి సూచన మేరకే తగ్గింపు?
-మున్సిపాలిటీ ఆదాయానికి గండి
-అంతా ఆయన కనుసన్నల్లోనే..?
-అంతా రహస్యమే..సాయంత్రం ఖమ్మంలో కలయికలు




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 15 రోజుల నుండి జరుగుతున్న ట్రేడ్ లైసెన్స్ టాక్స్‌ల వసూళ్ల పరమంలో జరుగుతున్న పరిణామాలు చూస్తే మున్సిపాలిటీ ఆదాయానికి పెద్ద ఎత్తున గండిపడుతుందని చెప్పవచ్చును. గత వారం 15 రోజుల నుంచి వైరా మున్సిపాలిటీలో ట్రేడ్ లైసెన్స్‌ల కోసం ఓ బృందాలను కుదుర్చుకున్నారు అనే సమాచారం అనుకూలంగా కొంతమందిని ఏర్పాటు చేసిన అధికారి తనకు నచ్చిన విధంగా వారితో మాట్లాడి అన్ని ఓకే చేసుకున్న తర్వాత బాధ్యతలు కేటాయించినట్లు తెలుస్తుంది. మిల్లుల ట్రేడ్స్ లైసెన్స్ విషయంలో పెద్ద ఎత్తున తప్పిదాలు జరిగాయని తెలుస్తుంది. ఇటీవల బాధ్యతలు చేపట్టిన మేనేజర్ తన కనుసైగల్లోనే ట్రేడ్ లైసెన్స్‌లను శాసిస్తున్నాడని తెలుస్తుంది. నివాస గృహాలకు వచ్చే పన్ను కంటే పెద్దపెద్ద మిల్లులకు తక్కువ టాక్స్ వస్తుందంటే ఆలోచించాలి. పారిశ్రామికంగా కొనసాగుతున్న మిల్లులకు ఎంత ట్రేడ్ లైసెన్స్ ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. కాని గృహ నిర్మాణాల కంటే మిల్లులకు వచ్చే టాక్స్ చాలా తక్కువ అని చెప్పవచ్చును. వాస్తవ కొలతలను మిల్లుల వద్ద వేయకుండా నామమాత్రపు కొలతలు వేసి తక్కువ టాక్స్ కట్టే విధంగా చేస్తూ మిల్లుల నిర్వాహకులతో రహస్య ఒప్పందాలు చేసుకొని మున్సిపాలిటీకి ఆదాయినికి గండి కొడుతున్నారు. మిల్లులకు ఈ నెల ఆగస్ట్20,29 తేదీల్లో వేసిన ట్రేడ్ లైసెన్స్ టాక్స్‌ను ఒక్కసారి పరిశీలించి కొలతలను మరోసారి కొలిస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. అధికారులు జేబులు నింపుకోవడానికి మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టాలని చూస్తున్నారు. అసలు మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొట్టేందుకు రకరకాల మార్గాలను రకరకాలుగా ఎంచుకుంటున్నారు. ఇలా ప్రతిఒక్కరూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేవిధంగా ఎవరికి వారే చూస్తూ ఉంటే ఈ మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎలా ముందుకు పోతాది. 15 రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన అధికారి తనకు నచ్చిన వారిని ఆదాయం వచ్చే వాటికి వారిని కేటాయించి వారితో సాయంత్రం పూట ఖమ్మంలో ప్రత్యేకంగా సమావేశం చేస్తున్నారని ఆర్ోపణలు కూడా ఉన్నాయి.

# బేతుపల్లి సొసైటీకి భారీ నష్టం

-వల తెగడంతో
రూ.8 లక్షల చేప పిల్లలు గల్లంతు
-ప్రభుత్వం ఆదుకోవాలంటున్న
సొసైటీ బాధ్యులు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** బేతుపల్లి గ్రామంలోని పురాతన పెద్ద చెరువు జలకళను సంతరించుకుంది. ఇటీవల కురిసిన ఎగువ ప్రాంతం నుండి వరద భారీగా చేరటంతో చెరువు నిండు కుండను తలపిస్తుంది. వర్షాకాలం సమీపిస్తుండటంతో సొసైటీ భాద్యులు రూ. 8 లక్షలు అప్పు చేసి చేప పిల్లలను కొని చెరువులో వదిలారు. వర్షాకాలం కావటంతో చేప పిల్లలు వరదకు లోతట్టు ప్రాంతాలకు వెళ్ళకుండా భారీ వలను సైతం అలుగు పారే వైపు ఏర్పాటు చేశారు. చేప పిల్లలను వదిలి రెండు నెలలు గడిచింది వర్షాలు సరిగా పడకపోవటంతో సొసైటీ సభ్యులు దిగులు చెందారు. చేపలు ఎలా వృద్ధి చెందుతాయని, పెట్టిన పెట్టుబడి వస్తుందా, రాదా, వర్షాలు రాకపోతే పరిస్థితి ఏమిటా అని ఆలోచించుకునే సమయంలో, ఒకసారిగా గత పది రోజులుగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురవడంతో చెరువుకి వరద ఉధృతి భారీగా పెరిగి అలుగు పారింది. అయితే సొసైటి సభ్యులు ముందు చూపుతో ఏర్పాటు చేసిన వల వరద ఉధృతికి కొట్టుకు పోయింది. దీంతో చేప పిల్లలన్ని వరదకు లోతట్టు ప్రాంతానికి కొట్టుకు పోయాయని, వరద సమయంలో పిచ్చి చెట్లు, రొట్ట తదితరాలు ఒక్కసారిగా వలవైపుకు రావటంతో వల తెగిపోయిందని వరద ప్రవాహం వేగంగా ఉండటంతో తాము వలను సరిచేసే అవకాశం కుదరలేదని తమ కళ్ళెదుటే చెరువులోని చేపలు లోతట్టు ప్రాంతానికి కొట్టుకు పోతున్న ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలోకి వెళ్ళామని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని సొసైటి సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే అందించాలి

**ప్రజాపక్షం/కల్లూరు:** మున్సిపాలిటీ కార్మికులు సిబ్బందికి వెంటనే వేతనాలు అందించాలని కోరుతూ కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి, కమిషనర్ కు వినతి పత్రం అందించారు. కల్లూరు లోని మునిసిపాలిటీ పరిధిలో పలు విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నామని, పెరిగిన వేతనాలు, పెండింగ్ వేతనాలు, వెంటనే అందించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్మికుల గౌరవ అధ్యక్షులు వేము రాంబాబు, సలహాదారులు, జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన దగ్గర నుంచి వేతనాలు అందడం లేదని పెరిగిన వేతనాలు నూతన జీవో ప్రకారం అందించాలని అదే విధంగా పారిశుద్ధ్య కార్మికులకు పారిశుధ్య సామాగ్రి అందించాలని వ్యక్తిగత భీమా రెన్యువల్ చేయాలని, ఏకరూప దుస్తులు అందించాలని కమిషనర్ ను కోరారు.



ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ గౌరవ సలహాదారు దామాల దయాకర్ రావు, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వజేర్మియా, కోశాధికారి కంభంపాటి ప్రకాష్ కార్యవర్గ సభ్యులు సుధాకర్, మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు, కమిషనర్ సంపత్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.

# విజయ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో దీపోత్సవం

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు సుందరయ్య నగర్‌లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూజలందుకుంటున్న విజయ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో మంగళవారం భక్తి శ్రద్ధలతో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా దీపాలతో కాంతులీనగా, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపి స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. చిన్నారులు, మహిళలు దీపాలను వెలిగించి స్వామివారికి ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. దీపోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, భక్తుల ఉత్సాహం చూస్తూ తిలకించారు. ఈ కార్యక్రమంలో సుధా వెంకటేశ్వర్లు, అక్కినపల్లి సత్యనారాయణ, మేదరమెట్ల యాదగిరి, నక్క సురేష్, రాహుల్, నక్క వాసు, సెంట్రింగ్ ప్రసాద్, రాయగిరి నగేష్, ఎడారి



శ్రీను, బంకు శివ, మహేష్, అశోక్, సంతు, చక్రీధర్, బొబ్బ రవి, తాళ్ల పల్లి యాదగిరి గౌడ్, కుంట లక్ష్మణ్, సత్యనారాయణ, సాత్విక్, ధర్మ తేజ, ల్యాబ్ వెంకట్, మధుసూదన్ రెడ్డి, బంటి, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# గిరిజనులను చైతన్య పరిచి మౌలిక సదుపాయాలు కల్పించాలి

- అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో నివశించే గిరిజనులకు ఆది కర్మయోగ అభియాన్ పథకంలో భాగంగా సేవ, సంకల్ప, సమర్పణ అనే నినాదంతో వివిధ శాఖల అధికారులు గిరిజనులను చైతన్య పరిచి వారికి కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటిడిఏ పిఓ రాహుల్‌తో కలిసి పథకం విజయవంతం అయ్యేందుకు మండల స్థాయి శిక్షకుల శిక్షణా శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన కుటుంబాలు వారి ఆచారాలు, జీవనశైలి, పద్ధతులు చాలా పురాతనమైనవని, ఇలాంటి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన ప్రతీ పథకాన్ని అందేంచుదుకు గ్రామంలోని గిరిజన యువకులు, మహిళల సహాయంతో ఇంటింటికీ, పొలాల గట్ల వెంట తిరిగి సమస్యలు తెలుసుకుని వారికి కావాల్సిన మౌళిక వసతులు కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించి ప్రధానంగా గిరిజన సంక్షేమం, మేకల విద్యావైద్యం, వ్యవసాయం, లఫ్లీఫుడ్, మేకల పెంపకం, మునగచెట్ల సాగు, అంగన్వాడీ, పాఠశాలల భవనాలు, జీవితబీమా, ఆది సురక్షా బీమా వంటి పథకాలను గిరిజనులకు తెలియజేసి కావాల్సిన వారికి అక్కడే దరఖాస్తులు రాయించి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనర్స్ చెప్పిన ప్రతీ అంశాన్ని మండల, బ్లాక్ స్థాయి అధికారులు తూచాతప్పకుండా అమలు చేయాలన్నారు. గిరిజన సంక్షేమ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు శ్రద్ధతో అమలు చేసేందుకు ప్రతీ అధికారి కృషి చేయాలన్నారు. అనంతరం ఐటిడిఏ పిఓ రాహుల్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రవశపెట్టే పథకాలు గిరిజన గ్రామాల్లో అమలువుతున్నాయని, గిరిజనులకు సేవ చేయడం అధికారులు అదృష్టంగా భావించాలన్నారు. ఈనెల 9,10 తేదీల్లో గ్రామాల్లో పర్యటించి ఎన్‌జిఓల సహకారంతో వ్యక్తిగత, కమ్యూనిటీ పరంగా ఉపయోగాల గురించి గిరిజనులకు తెలియజేసే వారి సంక్షేమానికి పాటుపడే విధంగా కృషి కార్యక్రమాన్ని కలిసికట్టుగా ముందుకు తీసుకెళదామన్నారు. ఆదికర్మయోగ అభియాన్ పథకం మారుమూల గ్రామాలు అధికంగా ఉన్న 19 మండలాల్లోని 130 గ్రామాల్లో పకడ్బందీగా అమలయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి మణెమ్మ, డిడబ్ల్యూఓ స్వర్ణలత లెనినా, డిఎంహెచ్ఓ విజయలక్ష్మి, ఏఓ సున్నం రాంబాబు, జిల్లా మాస్టర్ శిక్షకులు మధువన్, మాధవరావు, జస్వంత్ ప్రసాద్, సంతోష రూపా, సలీంతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పలు పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండలంలో ఆగస్టు మాసంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరి, పత్తి పంటలకు వివిధ రకాల పోషక లోపాలు, చీడపీడలు వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు, కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. మంగళవారం నాగినేనిప్రోలురెడ్డిపాలెం, మోరంపల్లిబంజర్, సంజీవరెడ్డిపాలెం గ్రామాలలో వరి, పత్తి పొలాలను వారు పరిశీలినలో భాగంగా ఈ సమస్యలను సకాలంలో గుర్తించి నివారించడం ద్వారా పంట నష్టాన్ని నివారించవచ్చని అధికారులు సూచించారు. రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు. వరి పంటలో ప్రధాన సమస్యలుగా మురునీటి తొలగింపులో భాగంగా పొలాల్లో నిలిచి ఉన్న వర్షపు నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపేందుకు తగిన ఏర్పాట్లు చేయాలనిఅన్నారు. అదే విధంగా ఎరువుల యాజమాన్యం, బ్యాక్టీరియా ఎండు తెగులు, కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులకు నివారణగా పోషక లోపాల నివారణగాకు పలు సూచనలను చేశారు. రైతులు సంప్రదాయ పంటలు మాత్రమే కాకుండా మునగ, ఆయిల్ ఫామ్ తోటలు వైపు దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని కోరారు రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులను సంప్రదించి, వారి సూచనల మేరకు మాత్రమే పురుగు మందులను వాడాలని తెలిపారు. ప్రాథమిక దశలోనే పంటలో వచ్చే సమస్యలను గుర్తించడం ద్వారా పురుగు మందుల వాడకంపై అయ్యే ఖర్చులను తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ సమగ్ర సస్యరక్షణ చర్యల వల్ల పంటను రక్షించుకోవచ్చన్నారు. ఈనెల పదో తారీఖు వరకు అధిక వర్షాలు ఉన్నందున ఎటువంటి పురుగు మందుల పిచికారీ చెయ్యకూడదని తెలిపారు. ఈకార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బి తాతారావు, శాస్త్రవేత్తలు శివ, హరిచంద్ర వ్యవసాయ విస్తరణ అధికారి శృతి, నాగవైష్ణవి, పవన్, రైతులు గాదె నర్సిరెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి, బత్తుల రాంకొండారెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి, భజన పెద్ద నాగం, మేకల వెంకన్న, కంది జయరామిరెడ్డి, నిమ్మల రాములు, దుప్పటి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు ఒకరికి.. బిల్లు మరొకరికి..!

-ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్ నమోదులో అధికారుల నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/కామేపల్లి:** ఇందిరమ్మ ఇల్లు ఒకరికి..బిల్లు మరొకరికి పడిన సంఘటన రేపల్లెవాడలో చోటు చేసుకుంది. ఈవిషయంపై వివరాలు ఇలా ఉన్నాయి. జగన్నాథతండ గ్రామ పంచాయితీలో రేపల్లెవాడ గామానికి చెందిన తేజావత్ రవికి ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు. ఇల్లెందు ఎంఎల్ఏ కోరం కనకయ్య చేతుల మీదుగా పట్టాను పంపిణీ చేశారు. అయితే అధికారులు తప్పిదం వలన తేజావత్ రవి నిర్మాణం ప్రారంభించి బెస్ మట్టం లెవెల్ మొదటి విడత పనులను పూర్తి చేశారు. హౌసింగ్ ఏఈ వచ్చి ఫోటో తీసుకొని బిల్లు జనరేట్ చేశారు. కానీ అతడి అకౌంట్‌లో నగదు పడలేదు. అదే గ్రామానికి చెందిన అదే పేరు గల వ్యక్తి ఖాతాలో ఈ నగదు జమ అయ్యాయి. బిల్లు రాకపోవడంతో ఆయన అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారు. ఈక్రమంలో నగదు వేరే వ్యక్తి ఎకౌంట్‌లో పడ్డాయని నిర్ధారించుకున్నాడు. దీనిపై ఆరా తీయగా కంప్యూటర్ ఆపరేటర్ లబ్ధిదారుడి



ఐడీ నెంబర్ నమోదు చేయకుండా లబ్ధిదారుడి పేరుతో నిధులు జమ చేయడంతో మరొకరి ఎకౌంట్‌లో పడ్డాయి. ఈ నేపథ్యంలో సదరు వ్యక్తిని నగదు ఇవ్వమని కోరగా నేను పేదవాడినని, నాకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తేనే నేను ఆ నగదు ఇస్తానిన బీష్మించాడు. ఇదే విషయంపై ఎంపీడీవో రవీందర్‌ను వివరణ కోరగా తప్పిదం జరిగిందని, పూర్తి విచారణ చేపట్టి లబ్దిదారునికి నగదు అందేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# ఎరువుల దుకాణాలు, పీఏసీఎస్ ఆకస్మిక సందర్శన



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** ఆళ్లపల్లి మండలంలోని ఎరువుల దుకాణాలు, పీఏసీఎస్‌ను జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మికంగా మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా యూరియా లభ్యత, విక్రయాలపై సమీక్ష నిర్వహించారు. యూరియా సరఫరా, నిల్వలు, రైతులకు పంపిణీ విధానం, విక్రయాలపై సమగ్రంగా పరిశీలించారు. విక్రయాలు సక్రమంగా జరుగుతున్నాయో లేదో కూడా తనిఖీ చేశారు. అనంతరం రైతులతో సమావేశమై నానో యూరియా, నానో డిఏపీ వినియోగంపై అవగాహన కల్పించారు. నానో ఎరువులు వాడకం ద్వారా రైతులకు ఎరువుల ఖర్చులు తగ్గడం, పంటలకు మెరుగైన పోషకాలు అందడం, నేల ఆరోగ్యం కాపాడుకోవడం వంటి ప్రయోజనాలను వివరించారు. రైతులు సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా మెరుగైన దిగుబడులు సాధించాలని సూచించారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి నానో ఎరువులను వినియోగిస్తే అధిక ఉత్పాదకతతో పాటు నేల ఫలవంతత కూడా కాపాడవచ్చని తెలిపారు.

## జానకి రామయ్యని పరామర్శించిన రేగా



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు జానకి రామయ్య అనారోగ్యంతో ఉన్నారు. కాగ మంగళవారం ఈ విషయం తెలిపి వారి నివాసానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ రాష్ట్ర ప్రభుత్వ విప్, మాజీ ఎంఎల్ఏ రేగా కాంతారావు వెళ్లి జానకి రామయ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు, మాజీ వార్డు సభ్యులు పాలెం దివాకర్‌రెడ్డి, మేడం లక్ష్మీ నారాయణరెడ్డి, గద్దల ప్రకాష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**దాసరి వారి అన్నప్రసన్న వేడుకకు హాజరైన మాజీ ఎంఎల్ఏ రేగా...**

జగన్నాధపురం పెద్దమ్మ తల్లి సన్నిధిలో అమృతం ఫంక్షన్ హాల్ నందు తాళ్లగొమ్మూరు గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి విజయ్, స్వప్న దంపతుల ముద్దుల కుమారుడు సోమాన్స్ అన్నప్రసన్న వేడుకకు రాష్ట్ర మాజీ ప్రభుత్వ విప్, మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణచందర్రావు, సారపాక టౌన్ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మీ చైతన్యరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తుపాకుల రవి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన సాయి ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల కేంద్రంలోని పాపకొల్లు రోడ్డు నందు కలిగిన సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో మొగిలి గీతిక విద్యార్థిని 8వ తరగతికి నవోదయ సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా జూలూరుపాడు ఎంపీడీవో తాళ్లూరి రవి విద్యార్థిని మొగిలి గీతికను శాలువా కప్పి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయి ఎక్సలెంట్ స్కూల్‌లో నవోదయ సీటు జిల్లా స్థాయిలో సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణం అన్నారు. నవోదయ సీటు కోసం విద్యార్థి పట్ల శ్రద్ధ కలిగి కృషి చేసిన స్కూల్ మేనేజ్మెంట్‌కు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థినికి నవోదయ సీటు సాధించడానికి ప్రోత్సహించిన విద్యార్థిని మొగిలి కృష్ణను ఆయన అభినందించారు. అదే విధంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల డైరెక్టర్ ఆరెబోయిన హుస్సేన్ మాట్లాడుతూ నవోదయలో మొగిలి గీతిక సీటు సాధించడం చాలా ఆనందంగా ఉందని, ఈ విద్యా సంవత్సరంలో 5వ తరగతి నుండి 6వ తరగతికి నవోదయలో ఆరుగురు విద్యార్థులు మా యొక్క పాఠశాల నుండి సీట్లు సాధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్సలెంట్ స్కూల్ డైరెక్టర్లు జక్కుల శివకుమారి, ఆరెబోయిన నాగలక్ష్మి, ఉపాధ్యాయులు నరసింహారావు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## విలేకరి మృతికి సంతాపం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని వేము మోహన్ బాబు (39) అకాల మృతికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, మాజీ ఎమ్మెల్యే వెంకట వీరయ్య పలు దిన పత్రికల, ఎలక్ట్రాన్ మీడియా విలేకరులు తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎస్సై హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా దేవి, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులతో పాటు ఆయా గ్రామాలలోని ప్రజలందరూ మోహన్‌బాబు భౌతిక దేహమును సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండలంలో మీడియా మిత్రులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి విలేకరిగా ఉంటూ గ్రామాలలో ఉన్న సమస్యలను వెలుగుతీసి ప్రజా సమస్యల పరిష్కారంలో కలం రంగంలో అనేకమందికి సహకరించారని, అనేక సేవలను చేశారని, ఆయన సేవలను నల్ల బ్యాడ్జీలు ధరించి పూలమాలను వేసి జోహార్, జోహార్ అంటూ నివాళులర్పించారు. అతి తక్కువ కాలంలో, తక్కువ వయసులో అందరి ఆదరాభిమానాలను పొందిన విలేకరి అని కొనియాడుతూ నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఓదార్పును, ధైర్యాన్ని ఇచ్చారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి



**ప్రజాపక్షం/అశ్వాపురం:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి కార్యక్రమం అశ్వాపురం మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమన్వయం చేస్తూ అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లిన ముఖ్యమంత్రి అని, పేదల ప్రజలకు ఏదైనా జబ్బు చేస్తే కార్పొరేట్ ఆసుపత్రిలో పైసా ఖర్చు లేకుండా ఉచితంగా చికిత్స అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈకార్యక్రమం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు గాదె కేశవరెడ్డి, తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, బట్టా సత్యనారాయణ, లంకమల్ల కొండలరావు, మట్టా వీరభద్రారెడ్డి, కొండబత్తుల ఉపేందర్, చెంచల రాము, మాదినేని సుబ్బారావు, గుర్రం చెన్నయ్య, అండెం గంగరాజు, షేక్ మోసీన్, పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారంకై పోరాటాలు

**-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు**




**ప్రజాపక్షం/ఖమ్మం :** అసంఘటిత, సంఘటిత రంగాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో ఏఐటియుసి ఖమ్మం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి శింగు నర్సింహారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలు తారాస్థాయికి చేరుతున్న తరుణంలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. పెట్టుబడిదారి సమాజం చేస్తున్న శ్రమదోపిడీ రూపం మారుస్తూ వస్తుందన్నారు. కార్మికుల శ్రమను దోచే పెట్టుబడిదారులు ప్రస్తుతం పాలకులను అడ్డుపెట్టుకుని పని గంటలు పెంచుతూ శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలే కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ విధానాలను తీసుకువచ్చి సంఘటిత రంగంలో అసంఘటిత రంగాన్ని సృష్టిస్తున్నారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీ, ఆశ, నేషనల్ హెల్త్ స్కీమ్ తదితర స్కీమ్ వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేసిన పనికి సరిపడ వేతనాలు చెల్లించకపోవడం, శ్రమ దోపిడీ చేయడం కారణంగానే కంపెనీ యాజమాన్యాలు వేల కోట్లకు పడగలెత్తుతున్నారని ఆయన ఆరోపించారు. ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్ మాట్లాడుతూ బోనస్‌లు, రాయల్టీలు, డివిడెండ్స్ సంగతి తర్వాత ముందు నెల నెల జీతాలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ప్రతినెల వేతనాల కోసం ఆందోళన చేస్తుంటే పాలకులు మాత్రం తమకెమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. వేతనాలు చెల్లించేందుకు బడ్జెట్ లేదంటున్న ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేర వేల కోట్ల రూపాయలు ఎలా ఖర్చుపెడుతున్నారని ఆరోపించారు. కార్మికులు, ఉద్యోగులు కూడా సమాజంలో భాగమేనన్నారు. మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల వల్ల ఎనిమిది గంటల పని విధానం పోయి పది గంటల పని విధానం వచ్చిందన్నారు. ఏఐటియుసి దీనిని తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 282 జీవోను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, పేరబోయిన మోహన్‌రావు, కార్యదర్శులు గుండపొంగు మల్లేష్, ఎండి జాకీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం పడిగాపులు

**-తెల్లవారుజాము నుంచే రైతులు క్యూ**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నారు. వివిధ పంటలను సాగు చేస్తున్న రైతులకు యూరియా అవసరం ఉన్న తరుణంలో సరిపడ లేకపోవడంతో రైతులు ఏమి చేయాలో తెలియని స్థితి నెలకొంది. పంట సాగు ముమ్మరంగా సాగుతున్న ప్రస్తుత తరుణంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటలకు యూరియా అవసరం కాగా ఆ మేరకు యూరియా సరఫరా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజుల తరబడి సొసైటీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. సొసైటీలకు యూరియా వస్తుందని తెలిస్తే రైతులు తెల్లవారుజాము నుంచే క్యూ లైన్‌లో నిలబడుతున్నారు. అయినా అరకొరగానే యూరియా దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సరిపడ యూరియా ఉందని ప్రచారం చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితులు ఉన్నాయి. మంగళవారం రఘునాథపాలెం మండలంలోని మూడు సొసైటీలకు యూరియా సరఫరా చేయడంతో రైతులు యూరియా బస్తాలను దక్కించుకునేందుకు పోటీలు పడ్డారు. వి. వెంకటాయపాలెం, మంచుకొండ సొసైటీలకు 333 బస్తాలు, రఘునాథపాలెం సొసైటీకి 230 బస్తాలు యూరియాను సరఫరా చేశారు. సొసైటీలకు యూరియా వస్తుందన్న సమాచారం తెలుసుకున్న రైతులు తెల్లవారుజాము నుంచే సొసైటీల వద్ద క్యూ కట్టారు. వందల సంఖ్యలో రైతులు రావడంతో సొసైటీల వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి రైతులకు కూపన్లు పంపిణీ చేసి ఒక్కో బస్తాను అందజేశారు. సరిపడ యూరియా రాకపోవడంతో పలువురు రైతులు నిరాశకు లోనయ్యారు.

# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కై కాళేశ్వరాన్ని ఆపటం సరైంది కాదు



**ప్రజాపక్షం/ తల్లాడ :** కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు కుమ్మక్కై రాజకీయాల కోసం కాళేశ్వరాన్ని ఆపటం సరైందని కాదని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. తల్లాడ మండలంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మంగళవారం భారీ బైకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ బిజెపి పార్టీ, కాంగ్రెస్ కుమ్మక్కై ప్రాజెక్టు ఆపే ప్రయత్నం చేస్తుందని, తెలంగాణలోని బీడు భూముల్లో బంగారం పండించే విధంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుతుందన్నారు. దీనిని ఎండగట్టే ప్రయత్నం వెనుక ప్రభుత్వం నీచమైన రాజకీయాలను చేస్తుందని ధ్వజమెత్తారు. శరీరంలో ఎదైనా భాగం జబ్బు చేస్తే దానిని బాగు చేసుకుంటాం అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు వేదిక భాగం దగ్గర ఒక పిల్లర్ కుంగిపోయిన విషయంలో బాగు చేయాల్సింది పోయి దానిని పూర్తిగా శాశ్వతంగా మూసివేసే కుట్ర చేస్తుందని, ఇతర రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే విధంగా ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. అదేవిధంగా రైతన్నకు సరైన సమయంలో యూరియా అందించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకోకుండా రైతన్ననలను బాధపెడుతున్నారని, రైతుకు కేవలం ఒక యూరియా కట్ట ఇస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి రైతులు, ప్రజల సంక్షేమం పట్ల దృష్టి సారించి వారికి అవసరమయ్యే అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు, దుగ్గిదేవర వెంకట్‌లాల్, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, షేక్.ఈసూబ్, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, కటికి నర్సింహారావు, రేగళ్ల సత్యం, చిన్నబ్బాయి, అశోక్, రఘు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు




**ప్రజాపక్షం/వైరా:** వైరా పట్టణ పరిధిలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో అభిమానులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు ప్రజల అభిమాన నటుడు, జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ 54వ జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. వైరా పట్టణ పరిధిలో స్థానిక బస్టాండ్‌లో అభిమానులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి బస్టాండ్‌లో ఉన్న 150 మంది వృద్ధులకు అరటి పండ్లను అందించారు. పవన్‌కళ్యాణ్ జన్మదినోత్సవం ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకొని అభిమానులు వృద్ధాశ్రమాల్లో అన్నదానం, రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేసి ముందుకు వెళుతూ సేవా కార్యక్రమంలో ముందు ఉంటామని అభిమానులు తెలియజేశారు.

# సిబిఐ విచారణ పేరుతో కేసిఆర్‌ను బద్నాం చేసేందుకు కుట్ర

**-బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్‌పై అవినీతి రంగు పులిమి సిబిఐ విచారణ పేరుతో బద్నాం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం పంగిడి ప్రధాన రహదారి హర్యాతండా వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అజ్మీర వీరునాయక్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు మాధంశెట్టి హరిప్రసాద్ లు మాట్లాడుతూ కాళేశ్వరం విషయంలో పిసి ఘోష్ నివేదికలో పస లేకనే విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐకి అప్పగిస్తుందన్నారు. 14 ఏళ్లు సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసిఆర్ పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి వర ప్రధాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిజెపితో కుమ్మకై కేసిఆర్‌ను బద్నాం చేసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 52 సార్లు ఢిల్లీ వెళ్లింది సిబిఐ కోసమేనా అని వారు ప్రశ్నించారు. కాళేశ్వరం విచారణను సిబిఐకి కాదు ప్రజాక్షేత్రంలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సి కవిత ద్వారా కాంగ్రెస్, బిజెపిలు హరీష్‌రావు వల్లనే కేసిఆర్ బద్నాం అవుతున్నారంటూ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చెరుకూరి ప్రదీప్, చెరుకూరి బిక్షమయ్య, అంగోత్ బాబు, తారా చంద్, బోడా భాస్కర్, జర్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతన్నల పడిగాపులు



**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్ మండలంలో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. కొందరు రైతులకు యూరియా బస్తాలు అందకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి సొసైటీ పరిధిలో యూరియా బస్తాల కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఎదురు చూస్తున్నారు. పోలీస్ పహారా మధ్య యూరియా బస్తాలను సరఫరా చేస్తుండగా గతంలో ఎన్నడూలేనివిధంగా యూరియా కొరత ఉండటంతో రైతుకు ఒక్క యూరియా బస్తాను మాత్రమే ఇవ్వడంతో ఒక బస్తా సరిపోదని రైతులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్త ంచేస్తున్నారు. బ్రాహ్మణపల్లి సొసైటీలో తనకు ఒక్క యూరియా బస్తా కూడా దొరకలేదని కొనగాల పిచ్చయ్య తన ఆవేదనను వ్యక్తం చేశాడు. గత 20 రోజుల నుండి పాడిగాపులు కాస్తున్న యూరియా బస్తాల కొరతతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, కొంతమంది ప్రైవేట్ వ్యాపారులు కావాలని యూరియా కొరతను సృష్టిస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో యూరియాను సరఫరా చేసి తమ పంటలను రక్షించాలని కోరారు.

# వేమిరెడ్డి కృష్ణారెడ్డిని పరామర్శించిన సండ్ర



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డిని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య మంగళవారం పరామర్శించారు. ఇటీవల కృష్ణారెడ్డి సతీమణి మాజీ ఎంపిటిసి వేమిరెడ్డి రామతులిశమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న సండ్ర ఆయనను పరామర్శించి ఆమె మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలన్నారు.ఈ కారయక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిపి దొడ్డ శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్‌లాల్, నాగేశ్వరరావు, చిన్నబ్బాయి, కాంపాటి జమలయ్య, వేమిరెడ్డి నర్సింహారెడ్డి, నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, పొట్టేటి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి




**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వైరారలో బోడేపూడి భవనం వద్ద నుండి రింగు రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించి మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ విద్యార్థి మహా ప్రదర్శన మా స్కాలర్‌షిప్స్ మాకు ఇవ్వాలి, స్కాలర్‌షిప్స్ బిక్ష కాదు మా హక్కు అంటూ నినాదించారు. ఈ సందర్భంగా జరిగిన మహా ర్యాలీ మానవహారంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలు ఇవ్వలేదని, ఈ పథకాన్ని తీసుకొని వచ్చింది మా కాంగ్రెస్ అని మేం అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని, మరింత అభివృద్ధి చేసి అందరికి బకాయిలు లేకుండా ఇస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీని ఇచ్చింది. నేటికి వాటిని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీని ఇచ్చింది. నేటికి వాటిని కాంగ్రెస్ అమలు చేయలేకపోయిందని అన్నారు. తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఈ జిల్లకు చేసిందేమి లేదని విద్యార్థులు ఫీజులు ఇవ్వాల్సిన బాధ్యత తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక, శ్రావణి, కళ్యాణి, తులసి, విక్రమ్, త్రినాధ్, రవితేజ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### - కలెక్టర్ జితేష్ వి పాటిల్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. సిఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులతో టెలీకాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ముఖ్యమంత్రి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో జరిగే ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుందని, పెద్ద ఎత్తన పూర్తయిన ఇండ్లలో పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాలు జరగడం చారిత్రాత్మకం అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన బెండాలపాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికై అధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాలు పూర్తి కావడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ గ్రామాన్ని సందర్శించి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సభా ప్రాంగణానికి వచ్చే లబ్దిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రవాణా, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం, భద్రత వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్నం 12 గం.లోపే అన్ని బస్సులు సభా ప్రాంగణానికి చేరుకునేలా ప్రణాళికలు రూపొందించాలని, ప్రతీ బస్సుకు ఒక ఇంచార్జీని నియమించాలనిన్నారు. సభలో జనసంచారం కారణంగా ఒత్తిడి తలెత్తే అవకాశం ఉన్నందున చిన్నపిల్లలు, గర్భిణీలు, బాలింతలు రాకుండా చూడాలని సూచించారు. సభ ముగిసిన తర్వాత తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకునే వరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర స్పష్టం చేశారు. జిల్లా గౌరవానికి అనుగుణంగా ముఖ్యమంత్రి పర్యటన అత్యంత పకడ్బందీగా విజయవంతంగా సాగేందుకు జ ఇల్లా యంత్రాంగం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# పోరాట స్ఫూర్తి శిఖరం రామనాథం : దండి

### -వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** పేదల పక్షాన కడ వరకు పోరాడిన సర్వదేవభట్ల రామనాథం పోరాట స్ఫూర్తి శిఖరమని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించి వందలాది ఎకరాల భూమిని పేదలకు పంచి ఇచ్చిన త్యాగమూర్తి అని ఆయన అన్నారు. సర్వదేవభట్ల రామనాథం వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో రామనాథం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ సాయుధ తెలంగాణ పోరాటంలో రామనాథం కీలక భూమిక పోషించారన్నారు. నైజాం ప్రభుత్వ నిర్బంధాలను ఎదుర్కొని సాయుధ తెలంగాణ పోరాటంలో ముందు భాగాన నిలిచిన మహోన్నతుడన్నారు. సింగరేణి కార్మికులు వెట్టి చాకిరితో మగ్గుతున్న సమయంలో సహచరులతో కలిసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ను స్థాపించి సింగరేణి కార్మిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. కడవరకు కమ్యూనిస్టుగా పనిచేసిన రామనాథం నేటి తరాలకు మార్గదర్శి అని సురేష్ తెలిపారు. రామనాథం అడుగుజాడల్లో పని చేయడమే ఆయనకు మనమిచ్చే నివాళి అని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, మల్లేష్, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కుతోనే సిబిఐ విచారణ

### -కేసిఆర్‌ను ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండమే
### -సిబిఐ విచారణను నిరసిస్తూ బిఆర్ఎస్ ఆందోళన




**ప్రజాపక్షం/ ఖమ్మం :** కాంగ్రెస్, బిజెపి కలిసి కుట్ర పూరిత వైఖరితో తెలంగాణ తెచ్చిన కేసిఆర్‌పై సిబిఐ విచారణ అంశాన్ని తెరపైకి తెచ్చాయని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. తెలంగాణ తెచ్చిన వ్యక్తిపై చేయి వేస్తే రాష్ట్రం అగ్నిగుండమవుతుందని వారు హెచ్చరించారు. పార్టీ పిలుపు మేరకు మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు స్థానిక జెడ్పి సెంటర్ వద్ద సిబిఐ విచారణను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ద్వారా బీడు బారిన భూములకు కేసిఆర్ సాగునీటిని అందించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంపు హౌజ్‌లు, 1531 కిలో మీటర్ల గ్రావిటి కెనాల్స్, 203 కిలో మీటర్ల సొరంగ మార్గాలు, 141 టిఎం సిల స్టోరేజీ, ఎత్తిపోతల మిశ్రమని వారు తెలిపారు. ఇంత పెద్ద కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి వంద ఫిల్లర్లలో మూడు ఫిల్లర్లు కుంగాయని కాంగ్రెస్ రాద్ధాంతం చేస్తుందన్నారు. బిఆర్ఎస్‌ను అణగద్రొక్కేందుకు కాంగ్రెస్, బిజెపి మిలాఖత్ అయ్యాయని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. విచారణను కాలయాపన చేస్తూ బిఆర్ఎస్ నేతలను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వ్యక్తిగత సహాయకుడు చిరుమామిళ్ల కిరణ్, నాయకులు బచ్చు విజయ్‌కుమార్, ఆర్‌జెసి కృష్ణ, మగ్బూల్, ఖమర్, నాగచంద్రారెడ్డి, బత్తుల మురళి, కిషోర్, తాజుద్దీన్, జ్యోతిరెడ్డి, పసుమర్తి రాంమోహన్, పల్లా రోజ్‌లీనా, కూరాకుల వలరాజు, మాటేటి నాగేశ్వరరావు, దేవభక్తిని కిషోర్, సుబ్బారావు, షకీనా తదితరులు పాల్గొన్నారు. ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట బిఆర్ఎస్ ఆందోళన నిర్వహించింది.



# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మాజీ ముఖ్యమంత్రి డా॥ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్ఆర్ చిత్ర పటానికి జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంఎల్ఎ కొండబాల కోటేశ్వరరావు, ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రజల మనస్సులో రాజశేఖర్‌రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేశారని అవి నేటికి చిరస్థాయిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, బాల



గంగాధర్ తిలక్, దొబ్బల సౌజన్య, శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కలెక్టరేట్ వద్ద ఎస్‌కెఎం ఆందోళన




**ప్రజాపక్షం/ ఖమ్మం :** అమెరికా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు తలొగ్గి పత్తి దిగుమతిపై సుంకాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల నాలుగున కలెక్టరేట్ వద్ద ఆందోళన చేయనున్నట్లు ఎస్‌కెఎం నాయకులు తెలిపారు. వామపక్ష రైతు సంఘాల సంయుక్త సమావేశం మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో జరిగింది. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పత్తిపై సుంకాన్ని రద్దు చేయడం ద్వారా పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఎదురవుతుందన్నారు. మోడీ రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నారని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు మేరకు పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ. 10075 నిర్ణయించాలని డిమాండ్ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈనెల మూడున అన్ని మండల కార్యాలయాల్లో ఆందోళనలు నిర్వహించాలని, నాలుగున కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించాలని ఎస్‌కెఎం పిలుపునిచ్చిందని ఆ పిలుపు మేరకు ఆందోళన నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బొంతు రాంబాబు, వివిధ సంఘాల నాయకులు నాగేశ్వరరావు, ఎం. నాగేశ్వరరావు, మాదినేని రమేష్, ఎస్‌కె మీరా, వెంకట్రామిరెడ్డి, ఎస్‌కె ఖాసీం, ఏనుగుల ప్రకాష్, కె. నాగేశ్వరరావు, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులెవరైనా లంచాలడుగుతున్నారా?

### - రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి గౌతమ్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, బిల్లుల జమలో అధికారులెవరైనా లంచాలడుగుతున్నారా? అని రాష్ట్ర హౌజింగ్ ఎండి వి.పి గౌతమ్ లబ్ధిదారులను ప్రశ్నించారు. మంగళవారం ఖమ్మంరూరల్, కూసుమంచి మండలలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించడంతో పాటు లబ్ధిదారులతో ముచ్చటించారు. నిర్మాణాల్లో ఇబ్బందులు కల్గుతున్నాయా? ఇసుక సరఫరా, ఇటుకల కొనుగోలు నిర్మాణం ఖర్చు బిల్లుల జమ అవుతున్నాయా ?అని అడిగి తెలుసుకున్నారు. ఇంతవరకు ఎన్ని విడతల డబ్బు ఖాతాల్లో జమ అయ్యిందని లబ్ధిదారులను అడిగారు. ఎవ్వరికి ఒక్క పైసా ఇవ్వాల్సిన అవసరం లేదని, మీ ఖాతాలో జమ మొత్తం ఇంటి నిర్మాణానికి వాడాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముందు ఎలాంటి ఇంట్లో ఉంటున్నారని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు వేగంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అధికారులు తక్కువ ఖర్చులో నిర్మాణం పూర్తయ్యేలా లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయమై పంచాయతీ కార్యదర్శులకు సంపూర్ణమైన అవగాహ శిక్షణ ఇవ్వాలన్నారు. లబ్ధిదారులను ఒకరి కంటే ఎక్కువ మందిని గ్రూప్‌గా ఏర్పాటు చేసి ఇటుక, సిమెంట్, ఐరన్ తదితర నిర్మాణ సామాగ్రి బల్క్‌గా తక్కువ రేట్‌లో ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, తహశీల్దార్లు రాంప్రసాద్, రవికుమార్, ఎంపిడీఓలు శ్రీదేవి, రామచందర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మెకానిక్ షెడ్డుకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయ పరిధిలో మెకానిక్ షెడ్డు నిర్మాణ పనులకు మేయర్ పునుకొల్లు నీరజ శంకుస్థాపన చేశారు. మంగళవారం రెండు కోట్లతో నిర్మించనున్న మెకానిక్ షెడ్డు నిర్మాణ పనులకు మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం నగరంలో పారిశ్రామిక, సాంకేతిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని మెకానిక్ షెడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. కార్మికులకు, టెక్నిషియన్లకు ఈ షెడ్డు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి కృషి ఫలితమే

**ప్రజాపక్షం/ సత్తుపల్లి :** ఏఐటియుసి కృషి ఫలితంగానే 356 మంది నాన్ ఎగ్జిక్యూటీవ్ కార్మికులకు పదోన్నతి లభించిందని ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సముద్రాల సుధాకర్ అన్నారు. మంగళవారం జెవిఆర్ ఓసి పివో ప్రహ్లాద్, ఓసి మేనేజర్ కళ్యాణ్‌రామ్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ దేవదాసు, గుర్తింపు సంఘం నాయకుల చేతుల మీదుగా పదోన్నతి పొందిన తొమ్మిది మంది సత్తుపల్లి కార్మికులకు పత్రాలు అందజేశారు.

# అయోధ్య బాలరాముడి రూపంలో గణపయ్య దర్శనం

**ప్రజాపక్షం/ సత్తుపల్లి :** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో మంగళవారం గణపయ్య అయోధ్య బాలరాముడి రూపంలో దర్శనమిచ్చారు. భక్తులు బాలరాముని రూపంలో ఉన్న గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందపాటి శ్రీనివాస రెడ్డి, మాజీ ప్రెసిడెంట్, వందనపు అంజారావు, ఫ్రెండ్స్ సన్స్ రాచమళ్ల రాము బ్రదర్స్, మాణిక్యాలరావు బ్రదర్స్, సాయినాథ్, రమేష్, రాంబాబు, గోపి, సాయికుమార్ పాల్గొన్నారు.